గ్రంథ సేకరణ

13052

శ్రీ

మహాదేవాయనమః

Śámbhuśatakamu.

శంభుశతకము.

ఇది

కుందుర్తిసుబ్బయ్యకవిచే

రచింపబడి

బ్రహ్మశ్రీ కోనరాజు లక్ష్మీనరసింహకవిచే

పరిష్కరింపబడి

Narasaraopet Rajyarama Press

నరసరావుపేట రాజ్యరమా ముద్రాక్షరశాలయందు

శ్రీ పాటి శేషయ్యగారిచే ముద్రింపబడినది.

మొదటికూర్పు.

1000 ప్రతులు

1934

[వెల 0—2—0

తొలిపలుకు

భగవద్భక్తులారా! ఈ శంభుశతకమును రచించిన కుంకుమర్తి సుబ్బయ్య కవి గీర్వాణ భాషాప్రవేశము గల వాఁడైనను తెలుఁగు లక్ష్యలక్షణములు పూర్ణముగాఁ జూడని కారణము చే విమర్శనాబుద్ధితోఁ జూచువారలకు దీనియందు లోపములు గనుపింపక పోవు. ఈ కవికీ శతకమే ప్రథమగ్రంథమగుట చేతను, పరమేశ్వర భక్తి ప్రతిపాదకమగుట చేతను దోషముల నెన్నక గుణముల నేపాటించి పండిత కవులు సలక్షణానేకోల్లసితగ్రంథములనింకను రచించుటకుత్సాహము గలిగింతురుగాక! తనభక్తుఁడగు నీసుబ్బయ్యకవికి దీర్ఘాయురారోగ్యైశ్వర్యముల నొసఁగి శంకరుఁడు సర్వదా రక్షించుగాక!

ఇట్లు

సత్కవి శ్రేయోభిలాషి,

పోతరాజు లక్ష్మీనృసింహాకవి,

అష్టావధాని.

శంభుశతకము.

గిరివాస మహేశ్వర
భోగికులేంద్రావతంస ♦ భూషితకర్ణా
వాగీశనుతపదాంబుజ
సాగిలి మ్రొక్కెదను శౌరి♦సన్నుతశంభో॥ 1

కం॥ కొండముగల దేవరఁ దొలి
దండములర్పింతు వేల్పుఁ ♦ దలఁచియొప్పయిన్
నిండిన భక్తిని నేనుం
నుండెడ మ్రొదుఁ బలుకుఁ♦దొయ్యాలిశంభో॥ 2

కం॥ శ్రీరామకృష్ణకృష్ణ న
పారమనీషావిశేషుఁ♦బండితచంద్రున్
భూరికరుణాంబుధి మద్గురు
నారాధనసేయువాఁడ ♦ ననిశము శంభో॥ 3

కం॥ గంగాధిక సిత కుముదా
లింగితశ్రీరాజ మకుట ♦ లింగమహేశా
యంగజ మద సంహరణా
శృంగార రసాబ్ధిచంద్ర ♦ శ్రీగిరిశంభో॥ 4

కం॥ శ్రీపార్వతీమనోహర
శ్రీపతిముఖదేవవినుత ♦ శ్రితసంసారా
కూపారతరణ మామక
పాపమ్ములఁ బాపిబ్రోవు ♦ భవహరశంభో॥ 5

కం॥ చేసితి తవపూజలు నే
జేసితి పాపములననుచుఁ ♦ బరువడిఁ గర్మల్
వేసితి క్షమక్షమునే నమునఁ
బాసితి నీనామసుధను ♦ పుణ్యమిసగెం శంభో॥ 6

కం॥ రంగద్ధీరజతాచల
శృంగే భర్మాలయాంత ♦ స్ఫూర్తి నిశాంతే
శృంగారి రత్నకేతే
గంగోమాలింగితాంగ ♦ నగనగర శంభో॥ 7

కం॥ ప్రళయాంతకాభవిషమును
గళమున నిలసింపఁ జేసి ♦ కమలభవాండం
బులనెల్లఁ బ్రోచినాడవు
భళిరా! నీభూతసాంత్వము ♦ భాగ్యము శంభో॥ 8

కం॥ ఏణాంచితకరవ్యాఘకం
శోణాజలరాశి తూణ ♦ ఖగహయబాణా
బాణాసుర పురవాస సు
త్రాణా నటనప్రవీణ ♦ శరణుతె శంభో॥ 9

కం॥ చలికొండ ఱేని బిడ్డట
చలిమలయే మామ యంట ♦ సతిసతియటనీ
నిలయము రజతాచలమట
భళిరే నిను బొగడువారి ♦ భాగ్యము శంభో॥ 10

కం॥ దీనుఁడ జ్ఞానవిహీనుఁడ
మానస బాధాన్వితుండ ♦ మతిమద్వేషిన్
గానిన వృత్తిచరుండను
నీనామ స్మరణమొసఁగు ♦ నిరతము శంభో॥ 11

కం॥ ఘనభక్తవన వసంతా
ముని మానస కమలహంస ♦ మురహరపద్మా
సననుత గిరిజాహృత్ప్రియను
దినమణి శశధర రథాంగ ♦ ధీప్రద శంభో। 12

కం॥ సిరిదా వచ్చును శివయన
హరయనఁ బాపాటవ్వులను ♦ హరణము సేయున్
పురహరయన నురియడగును
స్మరహరయన కామముడుగు ♦ శంకరశంభో॥ 13

కం॥ దనుజాత నివహభంజనఁ
సనకాదిక దేవమౌని ♦ సన్నుతచరణా
జనిరంజన నానావా
పనిరదా సీకసత్త్వ ♦ భంజన శంభో॥ 14

కం॥ పట్టితిఁ తవపదబద్మము
గట్టితి నీవసతిఁ జేర ♦ గందశతంబుల్
మూట్టలఁ బాప పరంపరఁ
గొట్టితి నిపాదభక్తిఁ ♦ గోరితిశంభో। 15

కం॥ సకలైశ్వర్య కరాంగా
వకిల సురాంబుజ పతంగ ♦ స్మరమదభంగా
యకలంక కనకలింగా
మకుటాయిత సద్భుజంగ ♦ మణిగణశంభో॥ 16

కం॥ ధృతశశధరసురగంగా
భృతసుందరతర కురంగ ♦ వేదతురంగా
కృతవారాసి నిషంగా
హృతదనుజవర చతురంగ ♦ హేశివశంభో॥ 17

కం॥ సంతసమొందెను నామది
యింతులపరిహాసకథల ♦ నింకెప్పుడును
జింతగ నీకథవినియెద
దంతికమాంపటలిశ్రేయంబు ♦ త్వత్కృప శంభో॥ 18

కం॥ భక్తుండు బోయవాఁడగునదె
శక్తియుతుండనఁగఁజాల ♦ శమనుఁడు కోపా
సక్తుఁడయి చంపఁ బూనిన
భక్తుఁ గరుణించి విడిచేసి ♦ పశుపతివె శంభో॥ 19

కం॥ నీనామామృతధారలు
పానము చేసిన నరుఁడు ♦ పరిడేందిలగా
ధ్యానము సేయుట మానను
మానసమును వదలి మనుచుఁ ♦ మెలఁగుచు శంభో 20

కం॥ శోషిత భక్తాఘౌఘా
పోషిత జలచర పతాక ♦ శుభశ్లోకా
తోషిత నత బృందారక
భూషీకృత దండశూక ♦ మునినుత శంభో॥ 21

కం॥ శంకరి సంతత భక్తవ
శంకర దుష్టాసుర కదంబ ♦ సంహారపినా
శంకర సకలైశ్వర్యప్రద
శంకర భవవారిధితరణ ♦ సాంబా శంభో॥ 22

కం॥ రావణుఁడు నేరమునని
యావాసాచలము నెత్త ♦ సతిభీతినుమా
దేవిని నిను గౌఁగలింపఁగ
నీవాతని మెచ్చి వరము ♦ నీయవె శంభో॥ 23

కం॥ ప్రాదముననిరులఁ బాసియు
యాదవమణియాజ్ఞ పార్థుఁ ♦ డస్త్రము వేడన్
సాదరము మీఱ జయమిడి
మేదిని నేలించితౌర ♦ మెప్పుగ శంభో॥ 24

కం॥ ప్రేమను పొగడినవారికి
భూమీశులు వస్త్రధాన్య ♦ భూగేహములన్
సీమలనిత్తురు సిరి
కామినికిని మేనొసంగ ♦ ఁగలిగిరె శంభో॥ 25

కం॥ శారదచంద్రనిభాంగా
శారదనాథాభివినుత ♦ శరసంధానా
శారద నారద కీర్తివి
శారద గిరిజాధినాథ ♦ సదయా శంభో॥ 26

కం॥ బలమునఁ నిష్ఠనెఁ బొఘ్రుఁడు
వెలిమిని ఘనదండముగాంచె ♦ ఁజిరతరభక్తిన్
వెలిసెను మార్కండేయుఁడు
నిలనిను వెలియింగ జాల ♦ నేలుము శంభో॥ 27

కం॥ ముద్దుగఁ బల్కు గజానను
సుద్దులు మీవీనులందు ♦ సోకినతరి మీ
కొద్దియుగల్గెనొ నాపై
తద్దను పరిసరింపుమయ్య ♦ తప్పక శంభో॥ 28

కం॥ మేరుధరాధర కార్ముక
ధారుణీరథ పుండరీక ♦ దళనేత్ర శరా
సార సగర్భ నియంతా
స్ఫారకృపాన్వాంత పరమ ♦ శాంతా శంభో॥ 29

క॥ ఆగమవేద్యుఁడవని నాగభృ
దాగనకీర్తి బ్రహ్మవినుత ♦ రాజకిరీటా
భాగీరథీ యుతశిరా
జాగరి శ్రీసర్వవాక్య ♦ సమ్మితశంభో॥ 30

క॥ పెంతమునఁ గాపురీనుఁడు
వంతముగ నెరకిన మృదంగి ♦ వాద్యనవమునన్
...సమొందిన సిరిచేఁ
గాంతేశ మాధవనిసనఁగ ♦ గతి దెలుశంభో॥ 31

క॥ దేవా నీవే కావా
జీవనమాలోకములకు ♦ సేవింపంగా
పావనము కరములమునఁ
జీవనమైయుమ్మలరఁ ♦ శ్రీకరశంభో॥ 32

క॥ దండము విశ్వాధరునకు
దండము సర్వేశునకు ♦ తాపహరునకున్
దండమ్ము గౌరి బ్రహ్మకు
దండము భూతేశునకు ♦ దండము శంభో॥ 33

క॥ సిరిమించు వేడుకనమున
గరిసుత వామాంకమునను ♦ కృత్తిమొలఁ గం
ధరమున గరళమ్ము నుగల
పరమేశ్వరు నిన్ను నెన్న ♦ వశమే శంభో॥ 34

క॥ ఘనమూర్తి పల్లవాంబుల
పవి పికములుగాక కాక ♦ సంఘము తెలుఁగు నా
భవదీయ నామసుధచేఁ
భవభక్తుని తెలిపెదఁ ♦ తనియఁ శంభో॥ 35

క॥ భవసాగరోత్తరణనా
నవుదోషవి తానదాస ♦ వనపిండివృగ్గా
రవివహ్నినేత్రయుంపు సిరి
తవివేకి సముదయదేవ ♦ తరుపవృశంభో॥ 36

క॥ పటీరునఁ బెగనినఘు
వాత్రిమము నీభారముడుపఁ ♦ ద్వత్పదనీరే
జాతము నాభారము మ
చ్చేతోబ్జమునందు నిలుప ♦ శ్రీగళశంభో॥ 37

క॥ సృష్టిస్థితిలయకర్తా
దుష్టాసుర లోకహరణ ♦ దుర్భర తేజా
దృష్టిజ్వలనహ్రాసన్మర
శిష్టా మాంపాహి లోక ♦ సేవిత శంభో॥ 38

క॥ పఫ్రాట నినుఁదలఁపని
పాపుల కిహపరసుఖంబు ♦ ప్రాప్తంబగునే
భూపతిని పిలిచిపెట్టిన
యాపుడమి జనమ్ముకుశల ♦ మందునెశంభో॥ 39

క॥ పీంశర మేశ్వర శంకర
తాపత్రయసారణ సుజన ♦ తాభినాత్రై
లోపరిశలవాసాగిరి
జాపహృత్పార్థదేహా ♦ హరినుతశంభో॥ 40

క॥ కించిత్కాలము నినుధ్యా
నించిన సదసద్వివేకి ♦ నృపతిత్వముఁదాఁ
గాంచుటఘనమా గురువే
ధించిన శతవేడ హరా ♦ దీర్పవె శంభో॥ 41

క॥ పలుచనపు పృష్ఠమున నర్పంగఁ
గలకాలము చెప్పుసేయఁగా ♦ గరుడధ్వజుఁడా
విలయము మొనర్పఁగ పాఱుఁడవు
విలువిల్లు పట్టించు మెల్ల ♦ వృషభాంకా శంభో॥ 42

క॥ సిలుగఁబుగ జాలిని
చెలువిస్ఫురితసుకళ ♦ సీమను సఖ్య
మాలాలంకృతశిరము
శూలాంచితకరము నాకు ♦ చూపుము శంభో॥ 43

క॥ హేజగదీశ శివాహా
దాక్షిణసమాస ♦ దీనాధారా
దాక్షసంహారకారీ
రాజతురంగ మహాశ్రితా ♦ నగశంభో॥ 44

క॥ పరగంధర్వసురాసుర
నరసంఘము నెల్లగాచు ♦ నాథుఁడవని యల్క
కరుణించినన్ను నీ కరుణ
పరిపాలన సేయు నీవు ♦ భవమా శంభో॥ 45

క॥ మతిశవిదూర నారి హరా
త్సుర హైమవతీ మనోజ్ఞ ♦ ధామ మహేశ
మారకీర్తిప్రియ గర్వభిక్ష
నర బ్రహ్మేంద్రనుత పాద ♦ తోయజ శంభో॥ 46

క॥ సీలాలక జాలాభాసి
లోల నిరుపమ్మదన రాజ ♦ లోలుపమున హిం
సాగ్రాసృత నిరుపకుటిక
పాలఘన యతీంద్రవేష ♦ ప్రాంజలి శంభో॥ 47

కం॥ శ్రీరాజరాజమిత్ర స
వారిపవిత్ర సుచరిత్ర ♦ హారినతపాత్ర
శారదనీరదగాత్ర య
నారత గిరిజాకళత్ర ♦ సమ్మితశంభో॥ 48

కం॥ భక్తార్తినాశాంగా
ముక్తాంతశ్శత్రునికర ♦ మునిజనసంగా
యుక్తాయుక్తగుణగ్రహ
ణోక్తవిముదితాంతరంగ ♦ యుగాత్రిశంభో॥ 49

కం॥ సురరాణ్ముఖ్యస్వకమండిత
వరమకుట మణిశ్రేణిని ♦ భాసితచరణా
హరినుతనియమాపూరణా
సరసమునీంద్రానుసరణ ♦ పండితశంభో॥ 50

క॥ మునికులతోషసుచంద్రా
దినకరశతకోటితుల్య ♦ దీధితిసాంద్రా
ఘననాట్యరంగవిహార
జనితానందాతిరేక ♦ సాంబాశంభో। 51

క॥ హర శూలధర శివా భవ
హరహరి విశ్వస్రుడనాది ♦ హావిభుగాత్రా
పురహర మదనశాసన
కరివరచర్మోత్తరీయ ♦ గావ్రుముశంభో॥ 52

క॥ వందితవైకుంఠేశా
నందిత సురసంతానవార ♦ నాగసుహారా
బృందారకసంసేవిత
సుందరగౌరీమనోజ ♦ సురుచిరశంభో॥ 53

కం॥ చిత్తము ననిన్నుఁ దలంపని
మత్తునిఁ బరితాంబులెన్నఁగ ♦ మానవటిచేతన్
నెత్తిసియుండకుశిమాఁదక
హాత్తినిసదలింపఁ దేగు ♦ సట్టులు శంభో॥ 54

కం॥ శైలాధిపసుతావిహారా
హేలాకృపజాగవహ ♦ ధకృవిహారా
హాలాహాలభక్షక నను
బాలింపఁగదయ్య చర్మ ♦ వాసా శంభో॥ 55

కం॥ అనఘముపాప్రభవ స
ద్వినుతాసుచరితప్రభావ ♦ పితరాభాపుర్
ఘనపాలితసి నిన్ను నెప్పుడు
వినుతించునవారికభయ ♦ విధమములు శంభో॥ 56

కం॥ ఘనమునుపవితలపక నూ
తనమున నాతంపుచేయ ♦ తలపి నిదిగో
భసితమునాపర మొసగిత
వసమానమును దుకరుణ ♦ యాధవా శంభో॥ 57

కం॥ మత్తుండై జ్ఞానతపహీనుండై
విత్తార్జనపరవిహీన ♦ వృత్తిపరుండై
లత్తుకొదవిన సైడత్వ
దాత్తమపదభక్తినాకు ♦ నెనరు శంభో॥ 58

కం॥ పతిత్వశ్వముఁ దలి
సితిపిసుం దెవ్వఁడేని ♦ నిరుపము నివ్వ
చ్ఛోత్రమున నెప్పుడు యుద్ధుఁ
త్త్వాతీనిదలఁచు యమకున్న ♦ ఖలుపగుశంభో॥ 59

కం॥ కేశవశివభేదంబులు
నాశముఁ బొందంగఁ దెలుపు ♦ నరులకె కాశీ
శ్రీశివతన సన్నిధిని ని
వేశిన్మ్రురులకు సంభ ♦ వింపదు శంభో॥ 60

కం॥ షట్చేదప్రియములవశ్యే
కించిత్తైక్యంబు మఱఁగి ♦ క్షితిశాశ్వతమం
చెంచి పరబ్రహ్మముఁ గఁదు వీఁ
డంచలుగక భ్రామయ్యె ♦ సాంబా శంభో॥ 61

కం॥ పండిత పామర భేదము
వింపుగ నీమదిని లేమి ♦ నిశ్చయము గునా
ఖండిలతనిరాజ ధనదన్ప్రు
కంఠము సుత్రుంల మాఘ్రిఁ నన్నుఁ ♦ గాచిన శంభో॥ 62

కం॥ సత్కీర్తి యాత్ర ఫలంబులు
నీటను మునుఁగంగ నేల ♦ నిరుపమకరుణా
పాటిగ నీపద భజనము
గాటముగాఁ గలిగియున్న ♦ గరధర శంభో॥ 63

కం॥ పలితము నూయియుబధిరత
కలనగ పెట్టకరసమున్న ♦ కాంతయు తనయుల్
వెలినెట్టకమున్న కణము
తలవాపకమున్న నన్నుఁ ♦ దలఁచెద శంభో॥ 64

కం॥ గోపురమునెనయు శృంగో
ద్దీపిత పర్వతము లెల్ల ♦ దీటగునే కో-
శ్రీపర్వతంబుతోడను
మీపరమ నివాసమగుచు ♦ మించెను శంభో॥ 65

క॥ నిత్యమనిత్యంబిదియని
సత్యం బెరిఁగిన యతీంద్ర ♦ సంఘమ్ములకే
స్తుత్యమ్మోదము గలుగుట
కాత్యాయని నాథ నీదు ♦ కరుణ నె శంభో॥ 66

క॥ కంతుని కంటను గాంతను బున్న
సంతతికి మహానటియు బోలె ♦ దనుజభయము మాంపో
స్వాంతత్రాణ భక్తసఖుండవు
పంతము గనుబో శివకునికి ♦ భవహర శంభో॥ 67

క॥ హంసతర భక్తిని గిరిజా
కుటిలాలక వెతము సేయు ♦ కోమలి కొరకై
నిజలోకము ... చరిత్రము
నిజముగ నెరి వచ్చితోడ ♦ ధీవర శంభో॥ 68

క॥ కాపడి ... ధోరణంబులు
పనుపడుఁ గల్గినప్పలంబు ♦ నయముగ నిరాకృతి
గనుపిన బిల్వదళములు
చిరభక్తిని తెచ్చి పూజ ♦ సేయఁగ శంభో॥ 69

క॥ పలికెదము నాదు తెల్వను
నలిన ... సమ్ముల ... ♦ కలిపిన మాటల్
శృతియని ... చెప్పెరననుస
స్మృతి వాదిధి దాటంబయు ♦ మిగా శంభో॥ 70

క॥ నీలగళ శర్వ విశ్వ
జ్వాల మహానటభుజంగ ♦ వరహారమహా
కాల పశుపతీ యని పిల
కాలమునిను బోగ ... ♦ గదియుదు శంభో॥ 71

కం॥ వెంటనుపార్జితధనమును
పంటయుఁబాడియును రాష్ట్ర ♦ పాయకతనవెం
న్వెంటంబనుపృషముపాపము
తుంటరిగనునాకునిద్ది ♦ తోఁచునెశంభో॥ 72

కం॥ కడుదుర్భరంబు జన్మము
చెడకను నరజన్మమెత్తి ♦ స్థిరమతిచేతన్
బుడమిని బ్రహ్మంబని నిను
గడిదైన భజింపముక్తి ♦ గలుగును శంభో॥ 73

కం॥ ఇహముఁబరముఁ గలవని
బహిరంతశ్శత్రుచేన ♦ పారభవాబ్ధిన్
గుహుమాడ్కి దాటఁగలుగుట
కహరిహారమును సీదభక్తి ♦ యబ్బుటశంభో॥ 74

కం॥ తనువుర్వి శాశ్వతంబని
మనమున చర్చింపకెపుడు ♦ మాధవు నిన్నున్
వినుమ విధేయత్వమ్ముల
ననయము సేవింపవలయు ♦ నభవా శంభో॥ 75

కం॥ నగుమోము కోడి చంద్రుఁడు
తగనెదురఁగ ననుచుబయులు ♦ దాబ్రికినని
సిగయుద్ది యగుట నెటుపో
నగరాకనుబానినిలిచి ♦ వరనలెను శంభో॥ 76

కం॥ సతికి పుత్రి కళత్రి పు
రాటవులును మిత్రబంధు ♦ రాజ్యసుఖంబుల్
కాటికిఁజనుతరినెవ్వియు
పాటిగసుకమిడవు నీజ ♦ పమ్మటుశంభో॥ 77

కం॥ నడిగల చిత్తము తేరుగ

గడుసరి విషయములు తేజీ ♦ గమిగాజ్ఞానా
ఖ్యుఁడు సారథిగా ముదమున
నడుచును జీవుండు మోక్ష ♦ నగరికిశంభో॥ 78

కం॥ భక్తికి లోనగు దైవము
శక్తికి గర్వంబులొంగు ♦ శమకునుసూడన్
రక్తికి సింగారమ్మును
ముక్తికి కామంబు గొమరు ♦ ముదుసలి శంభో॥ 79

కం॥ సుదతికి కేశము లందము
వదనమునకు తిలక మింపు ♦ వాయికినగవున్
జెదవికిఁ దాంబూలంబును
కదనమునకు యోధుఁడంగు ♦ ఘనముగశంభో॥ 80

కం॥ చెడుదుగాచోరత్వంబున
చెడియెద రన్యాయంబుచేతఁ ♦ జెడుదురు కృధచేన్
జెడుదురు జారత్వంబున
జెడుదురు పుట్టింటనున్న ♦ చేడెలుశంభో॥ 81

కం॥ చదువని చిన్నతనంబును
మదికుదురని వార్ధకంబు ♦ మగువులరతిచేఁ
బొదలని యౌవనము సరు
నెదకును నానందమీయ ♦ వింతయుశంభో॥ 82

కం॥ అపవర్గప్రదపురదా
సుపర్వమాని వరసేవ్య ♦ సురుచిరగాత్ర
అపరాధిని కరుణైత్రా
కృపానిధీ స్తోత్రపాత్ర ♦ గిరిశాశంభో॥ 83

కం॥ ఎవ్వఁడు శివరాత్రిని నిను
బువ్వుల గంధాక్షతములఁ ♦ బూజలుసేయున్

నివ్వటిలు నిహపరమ్ములు
నవ్వానికి ధన్యుఁడతఁడె ♦ నగాంగదశంభో॥ 84

కం॥ శ్రీశైలము రజతాద్రికి
వాసిగపాతాళగంగ ♦ భాగీరథికిన్
వాసిత్ర్యంబకనగరియు
కాశికి వరిముల్లు హెచ్చు ♦ గదరా శంభో॥ 85

కం॥ మాధవు చెలికాడవు నా
రాధకబుధకోటికమర ♦ రమ్యాటవిభూ
జాధిపుఁడవుస్థిర కరుణా
పాదోనిధి వబ్జజాండ ♦ భరణా శంభో॥ 86

కం॥ మదనవికారవిహీనా
సదమలచిత్తాబ్జలీన ♦ శాత్రివగర్వో
దధిబడబాగ్నిసమానా
మదనసతీశోకహరణ ♦ మనునుతశంభో॥ 87

కం॥ ఉరుపాదోనిధిమాణా
పరమాత్మా చంద్రశంఖ ♦ భాసురరూపా
దురహంకార జనాంతక
సురవందిత యోగిబృంద ♦ సుఖకరశంభో॥ 88

కం॥ నిరుపమనీల గళాహార
పరమేశాసన్నుఁబోలు ♦ పాపులుభవసా
గరముఁ దాటగనావిక
గురుతర తవపూజగాదె ♦ కుంభినిశంభో॥ 89

కం॥ నిగమాంతవేద్య సురుచిర
గగనశిరోజాత మహిత ♦ కరుణోపేతా
నగవైరివైరివారణ

మృగరాజాదివ్యతేజ ♦ యీశాశంభో॥ 90

కం॥ ఆజ్యము వేల్చ్రిసురాధిప
రాజ్యము లేలంగవచ్చు ♦ రాజవిభూషా
పూజ్యముగునీదుపదముల
లజ్యాదానమున నేన ♦ లబ్ధముశంభో॥ 91

కం॥ నిగమాంతవేదియైనన్
పగవానిన్బ్రోవనేర్చు ♦ బల్లిమదైనన్
మగువలనెచ్చెలియైనన్
దగునానిన్నెఱుఁగ భక్తి ♦ దనరకశంభో॥ 92

కం॥ సరివారినేస్తమొప్పను
అరిమూరినసంధిసేయు ♦ టదిభాగ్యముగన్
గురునికడ వినయమలరను
సరిసుందరి పెండ్లియగుట ♦ సౌఖ్యముశంభో॥ 93

కం॥ స్నానముసంధ్యకుఁబ్రాణము
దానముప్రాణంబుసిరికి ♦ దంతికికరమున్
వానకుబ్రాణము మేఘము
నీనామముప్రాణమౌను ♦ నిరతికిశంభో॥ 94

కం॥ పావకరవిశశిసంయునా
తావకదాస్యంబుగలుగ ♦ దగులముమిడదే
పావనమితరముగలదే
(శ్రీ)విలసదపాంగ సాంద్ర) ♦ శివకరశంభో॥ 95

కం॥ (శ్రీ)సానుమద్వరమ్మని
వాసముగానద్రితనయ ♦ భార్యగఁబ్రిమథుల్
దాసులుగాఁజెలువొందెడు
నీసన్నిధినిలువనిమ్ము ♦ నిరతముశంభో॥ 96

క॥ పార్థు నెదుమచ్చుఁగ నమ్రతి
బాప్రార్థించినగిరిజకై ♦ కపటశబరుఁడవై
యర్థియనకపోలితి భా
ర్యార్థము సేయంగరాని ♦ యదియేదిశంభో॥ 97

క॥ జలధుల సలిలములింకిన
నిల ధరములు చూర్ణమైన ♦ నిల జలమైనన్
బలమున గాలుఁడు పన్నిన
నలవిదె శైవులను గెల్వ ♦ నయలకు శంభో॥ 98

కం॥ శ్రీగిరిఁ గాంచిన వానికి
రాగద్వేషమ్ములు డుగు ♦ రాజిలు సుఖముల్
యాగము చేసినఫలముఁ బ్ర
యాగను జూచినఫలమ్ము ♦ నబ్బును శంభో॥ 99

క॥ కమ్మని తేనియలొల్కుట
నెమ్మదిపదగుంఫనమున ♦ స్థిరకల్పనలన్
యిమ్మైనమోక్షలక్ష్ములు
తెమ్మనకయె యిచ్చు శతక ♦ తీర్థము శంభో॥ 100

క॥ శ్రీముఖసమగడఋతువున
శ్రీమీరెడుమాఘమునను ♦ గృష్ణమునందున్
బాములబాపుచతుర్దశి
స్వామీ! నాకందశతమె ♦ సంగెదశంభో॥ 101

క॥ క్షితికుందుర్త్యన్వయుఁడను
దితిపతిగోత్రుండను సాంబ ♦ ధీమణిసుతుఁడన్
గతవింశద్వత్సరుఁడను
శతకమునీకంకితముగ ♦ సల్పితిశంభో॥ 102

కం॥ శ్రీగిరికేశానగ్రాంబుప
బాగుగశ్రీగుండ్లకమ్మ ♦ ప్రాగ్భాగమునన్
భోగవతిపాటిసుకృతుల
ప్రోగిలకొమ్మాలపాడు ♦ పురమున శంభో॥ 103

కం॥ ధరశాలివాహశక స
త్సరములుశరశరహారిన్ని ♦ శాపతిసంఖ్యన్
జరగెడు శ్రీముఖసంవ
త్సరమున సుబ్బన్నుడీని ♦ సల్పితిశంభో॥ 104

కం॥ చెప్పిన శతకమ్మైకొని
తప్పుల నొప్పులుగఁ దలఁచి ♦ తమనిడ్డిగనె
ల్లప్పుడు ననుదయఁగను గొను
మొప్పఁగ నీదాసుఁడని ♦ నుర్వీశశంభో॥ 105

కం॥ యీశతకమెవ్వఁడిని శిం
బాశను పఠియింప విన్న ♦ నాపదతొలఁగన్
నాశమునొందని మోక్షం
బీశా నీకరుణఁగనెద ♦ నెనయుచుశంభో॥

కం॥ కందములష్టోత్తర శత
ముందిరముగ భక్తితోడఁ ♦ బొనరించి భవ
త్సుందర పదములకిడనా
నందస్వాంతమున నుంచి ♦ నాడనుశంభో॥ 107

కం॥ ఇందుధరుండవుగావున
కందేందీవరసుమాల ♦ ఘటియించిగుదే
చెందించితి నీసన్నిధిఁ
బృందామోదమ్ముగూర్పు ♦ మయ్యాశంభో॥ 108

—* సమాప్తము *—